ఈనాడు
THE LARGEST CIRCULATED DAILY IN ANDHRA PRADESH

# విదేశీ వైద్య విద్యపై నేడు అవగాహన

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: విదేశీ వైద్య విద్యపై మంగళవారం కాకినాడలో ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు నగర మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఎంఏ సయ్యాద్, షన్నుస్ మెడికో ఎబ్రోడ్ సంస్థ డైరెక్టర్ మైమునీస్సా ఘటం తెలిపారు. మెయిన్ రోడ్డులో గల శ్రీవత్సవ లాడ్జి కాన్ఫరెన్స్ హాల్లో ఈ సదస్సు జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాలలో వైద్య విద్యనభ్యసించేందుకు ఆసక్తిగల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

20-July-2016, Wednesday
Event of Medico Abroad, Hyderabad, India